వ్యసనాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

సీపీ డా॥అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

తోటి విద్యార్థులను, జూనియర్లను ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ డా॥అనురాధ హెచ్చరించారు. గురువారం ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం నేరమన్నారు. ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ చట్టం యాక్టు 1997 నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. ర్యాగింగ్ ఒక విష సంస్కృతి అని దాని జోలికి ఎవ్వరూ వెళ్లదన్నారు. ర్యాగింగ్ చేయడం నేరమని విద్యార్థులు జూనియన్,సీనియర్స్ అనే తేడాలేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించాలన్నారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే బంగారు భవిష్యత్ కోల్పోతారనితెలిపారు. వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్ను నాశనం చేసుకోవద్దన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ర్యాగింగ్ పాల్పడే వారి వివరాలను డయల్ 100కు తెలియజేయాలన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

-ఎంపిడివోయాదగిరి

జగదేవ్పూర్, ఆగస్టు 8 (ప్రభాతవార్త):

గ్రామాల్లో దోమల నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని జగదేవ్పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.యాదగిరి అన్నారు. మండల పరిధిలోని గొల్లపల్లి, బిజివెంకటాపూర్ గ్రామాల్లో చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజివెంకటాపూర్లోని అంగన్వాడీకేంద్రం, ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చేతులు ఐదు రకాల పద్ధతిలో ఎలా శుభ్రం చేసుకోవాలో చూపించారు. గొల్లపల్లిలో దోమల నివారణకు మురుగు కాలువల్లో, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పల్లె తిరుపతి, వెంకటేశం, గొల్లపల్లి మాజీ ఎంపిటిసి మహేష్, సిఏ రమేష్, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

సిఎస్ఆర్ నిధులతో చేపట్టే

పనులు వేగవంతం చేయాలి

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి బ్యూరో ఆగస్టు 8,ప్రభాతవార్త: సిఎస్ఆర్ నిధులతో చేపట్టేపనులు వేగవంతం చేయాలని రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లాలోని పరిశ్రమల ప్రత్యేక అధికారులతో సిఎస్ఆర్ నిధుల వినియోగంపై,చేపట్టిన అభివృద్ధి పనుల తీరుతెన్నులపై జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. 2023, 24ఆర్థిక సంవత్సరానికి సంబందించి జిల్లాలో 160కోట్ల సిఎస్ఆర్ బకాయిల ఉన్నాయని అన్నారు.క్లస్టర్ అధికారులు వివిదశాఖల అధికారులతో సమన్వయం చేసుకొని,అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అయ్యేలా చుడాలన్నారు.చూద్దాలే అనే అనే ధోరణిని వీడి,విద్య,వైద్య సౌకర్యాల మెరుగు కోసం సిఎస్ఆర్ నిధులు కర్చు పెట్టేలా పరిశ్రమల ప్రతినిధులను చైతన్యపరచాలన్నారు.యువత డ్రగ్స్బారిన పడకుండా కపాడాల్సిన బాద్యత మనందరిపై ఉందన్నారు.ఈకార్యక్రమంలో ఆదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి,ట్రైనీ కలెక్టర్ మనోజ్, సంబందితశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఐటి టవర్ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

ఐటి టవర్ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట రూరల్ మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో సాలిడ్ లిక్విడ్ వెస్ట్ మెనేజ్మెంట్ అఫ్ సెంటర్ను జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్తో కలిసి జిల్లా కలెక్టర్ మక్కిలినేని మనుచౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ను పరిశీలించారు. అంతకుముందు నాగులబండ సమీపంలోని ఐటి టవర్ను కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ పిడి జయదేవ్ఆర్య,మెప్మా పిడి హన్మంతరెడ్డి, మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ప్రేరణ, ఏఈ అవినాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ సతీష్ ఉన్నారు.

నేడు సెట్విన్ చైర్మన్గా గిరిధర్రెడ్డి ప్రమాణ స్వీకారం

జహీరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్గా మాజీఎంపిపి అధ్యక్షులు ఎన్.గిరిధర్రెడ్డి ఈనెల 9న హైదరాబాద్లోని ఓల్డ్ సిటీ పురానిహవేలిలోని సెట్విన్కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి జహీరాబాద్ ప్రాంతం నుంచి కాంగ్రెస్ నాయకులు, గిరిధర్రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లేదుకు తగు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు గిరిధర్రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమానికి హాజరుకావాలని గిరిధర్రెడ్డి పార్టీ నాయకులు వేరువేరుగా ఆహ్వానపత్రాలు అందచేశారు.

మొక్కల నాటడం మనందరి బాధ్యత

జిల్లా ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్



మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఆదనపు కలెక్టర్

సంగారెడ్డి మున్సిపాలిటి ఆగస్టు 8, ప్రభాతవార్త: జిల్లా యువజన మరియు క్రీడశాఖ ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్స్టేడియంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మొక్కలు నాటారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రాధాన్యతల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడానికి ప్రాధ్యానత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో డిఐఎస్ఓ కాసిం బేగ్, టిఎన్జిఓఎస్ జిల్లా అధ్యక్షులు జావిద్ అలీ,జిల్లా అథ్లేటిక్స్ అసోసియోషన్ చైర్మన్, ఆరవ వార్డు కౌన్సిలర్ ఎం.డి.సోహెల్ అలీ, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూనవేణు, స్విమ్మింగ్ కోచ్ శ్రీనివాస్గౌడ్, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి : ఎంపిడివో

కొండపాక, ఆగస్టు 8, ప్రభాతార్త : జ్వరప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించి ఆరోగ్యవంతంగా జీవించాలని ఎంపిడిఒ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కుకునూరుపల్లితో పాటు ఎర్రవల్లి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అయన పాల్గొని ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. వ్యక్తిగత పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధుల రాకుండా జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు. కుండలు, గుతలల్లో నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్ష కాలంలో డయోరియా, జ్వరాలు, డెంగీ, మెదడు వాపు లాంటివి వ్యాప్తి చెందకుండా నీరు నిల్వ ఉన్న గుంతల్లో లార్వాలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకొవాలని వివరించారు. ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అయన అయా గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలను, పాఠశాలలను సందర్శించారు. కార్యక్రమంలో కుకునూరుపల్లి పిహెచ్సి వైద్యురాలు పర్వీన్, ఎఎన్ఎంలు పద్మ, పద్మవతి, అంగన్వాడి టిచర్లు, ఉపాధ్యాయులు, మహిళ సంఘం సభ్యులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కుకునూరుపల్లి, కొండపాక మండలాల్లోని కొండపాక, సిర్సనగండ్ల, దుద్దెడ, మంగోల్, తిప్పారం, ముద్దాపూర్, అంకిరెడ్డిపల్లి, తదితర అన్ని గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించారు.

ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలి

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

సంగారెడ్డి టౌన్, ఆగస్టు 8, ప్రభాతవార్త: ప్రతి పౌరుడికి నాణ్యతతో కూడిన ఉచిత వైద్యం అందించడమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా అన్నారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడిసిన్ స్టాక్ రూంలో డయాలసిస్ సెంటర్ను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అధ్యాపకులతో, మెడికోలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ప్రైవేటు దశఖానాలు మెడికల్ చట్టాలను పాటించాలని సూచించారు. త్వరలో సంగారెడ్డిలో 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసుకుందామన్నారు. సంగారెడ్డి ఆసుపత్రి జిల్లాకు గుండెకాయలాంటిదని, ఆయా ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన నాణ్యతతో కూడిన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. జిల్లా అసుపత్రిలో అన్ని పరికరాలు, యంత్రాలు అందుబాటులోఉండాలని సూచించారు. డయాలసిస్ బెడ్లు పెంచాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రి ఆవరణలో పెండింగ్లో ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మున్సిపల్ చైర్మన్ విజయ లక్ష్మి, ఆర్డిఓ వసంతకుఏమారి, డిఎంఈ డాన్ వాణి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్, జిఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా, డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ గాయత్రి, టిపిసిసి అధ్యక్షులు జగ్గారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

మాట్లాడుతున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్

రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్ల సాధనకు కృషి

-రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్

రామచంద్రాపురం, ఆగస్టు 8,ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేస్తానని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. గురువారం రామంద్రాపురం మండలం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జనరల్బాడి సమావేశం సంఘం కార్యాలయంలో నిర్వహించారు. సమావేశాన్ని కార్పొరేటర్ బూరుగడ్డం పుష్పనోష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల కనీస డిమాండ్లను సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వంకు అనేక మార్లు వినతి పత్రాలు సమర్పించామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘటితంగా ఉంటూ తమ డిమాండ్ల సాధనకు ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల అభ్యున్నతికి తన వంతు సహకారం ఉంటుందని కార్పొరేటర్ పుష్ప భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్రెడ్డి, జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళీధర్, మండల అధ్యక్షులు శంకరం గౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు నాగభూషణం, ప్రధాన కార్యదర్శి రాములు, నాయకులు బసవేశ్వర్, బక్కారెడ్డి, శంకర్, రామచందర్, ప్రతాప్రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు అండ సిఎం సహాయ నిధి

మాజీ ఎమ్మెల్యే భూపాల్రెడ్డి

నారాయణఖేడ్, ఆగస్టు 8 ప్రభాతవార్త:

సిఎం సహాయ నిధి పేదలకు ఎంతో అండగా ఉంటుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కాపల్లి గ్రామానికి చెందిన గోవింద్ నర్సింలు, తండ్రి కిష్టయ్యకు ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.36 వేలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్, నారాయణఖేడ్ మండల పార్టీ కుమ్మరి పరమేశ్వర్, ఆత్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ విఠల్గౌడ్, బావుగి ప్రభు, గ్రామ పార్టీ అధ్యక్షులు భూమయ్య, యువత అధ్యక్షులు గోవింద్ తుకారాం, యువ నాయకులు చింటు నరేష్, గ్రామ తాజా మాజీ వార్డు సభ్యులు హన్మాగౌడ్, ఎల్లాగౌడ్, సాయిరెడ్డి, నాయకులు ఔసలి ప్రభు, రాములు, శ్రీనివాస్, పండరి తదితరులు ఉన్నారు.

పరామర్శ...

నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కాపల్లి గ్రామానికి చెందిన ఔసలి పండరి గత కొన్ని రోజులుగా ఆనార్యోగంతో ఉన్నాడని తెలిసింది. విషయం తెలుసుకుని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈయన వెంట బారస నాయకులు తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటాలి

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు

నర్సాపూర్ రూరల్, ఆగస్టు 8,ప్రభాతవార్త: పర్యావరణాన్ని రక్షించాలంటే మొక్కలను నాటడం తప్పనిసరని జిల్లా గ్రామీణాభివృద్ధికారి శ్రీనివాస రావు అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు మండల పరిధి కాగజ్ మద్దూర్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, మహిళలకు స్వచ్ఛదనం-పచ్చదనం గురించి అవగాహన కల్పించారు. పిల్లలకు చిన్నప్పటి నుండి అన్ని విషయాలలో అవగాహన ఉండాలన్నారు. ఆయన పిల్లలతో మాట్లాడుతూ ఇంటిలోనే కాకుండా మీ చుట్టూ పరిసరాలను కూడ పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇంటి చుట్టూ కనీసం ఆరు మొక్కలను పెంచాలని తెలిపారు. ఉత్తమ గృహిణికి బహుమతులు అందచేస్తామని తెలిపారు. అలాగే వ్యక్తి పరిశుభ్రతకు కూడ ప్రాధాన్యనివ్వాలని, అప్పుడే రోగాలు దరిచేరవన్నారు. అలాగే పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి మొక్కలను నాటారు. అనంతరం నత్నాయపల్లి గ్రామంలో పర్యటించి స్కూల్ ఆవరణలో పెద్ద ఎత్తున మహిళలతో కలిసి మొక్కలను నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని విజవంతం చేయాలని సూచించారు. అక్కడె ఉన్న సెగ్రిగేషన్ షెడ్ను సందర్శించి ప్రతి రోజు ప్రతి మహిళ ఇంటి నుండి తడి చెత్త-పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ కార్మికులకు అందించి ప్రజారోగ్యానికి తోడ్పడాలని తెలిపారు. ఈ విషయంలో మహిళలు, మహిళ సంఘాలు ప్రముఖ పాత్ర వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గౌరి శంకర్, ఎపీవో అంజిరెడ్డి, సీసీ దేవిసింగ్, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలతో అప్రమత్తంగా ఉండండి

జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి వెణుగోపాల్రెడ్డి

పటాన్చెరు, ఆగస్టు 7,ప్రభాతవార్త: నిత్యం ఏదో ఒక చోట జరుగుతున్న సైబర్ మోసాలతో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ వేణుగోపాల్రెడ్డి పేర్కొన్నారు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం పటేల్ గూడలోని ఐఐటి రామయ్య ఇష్టా విశ్వవిద్యాలయంలో సైబర్ క్రైమ్పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వేణుగోపాల్రెడ్డి మాట్లాడుతూ దేశంలో రోజుకు 40 కోట్ల మేర సైబర్ మోసాలు జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో రోజుకు మూడు,నాలుగు చోట్ల సైబర్ క్రైమ్ మోసాలు జరుగుతున్నాయన్నారు. లింక్స్, ఓటిపి, ట్రేడింగ్,ఇన్వెస్ట్మెంట్ వంటి పలు సైబర్ మోసాలకు గురవుతున్నట్లు తెలిపారు. వచ్చిన లింక్స్గాని ఓటిపిలకు గాని స్పందించవద్దని,సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉంటూ మీ తల్లితండ్రులతో పాటు తెలిసిన వాళ్లందరికి ఇలాంటి మోసాలపై అవగాహన కల్పించాలన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సీఐ రవి, కళాశాల చైర్మన్ కార్తీక్, ప్రిన్సిపల్ వి ప్రేమ్కుమార్, కళాశాల అడ్మిన్ దేవదానం, క్యాంపస్ ఇంచార్జి వినోద్, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం సామాజిక బాధ్యత

చిన్నశంకరంపేట,ఆగస్టు 8,ప్రభాతవార్త:

మొక్కలు పెంచడం అనేది అందరి సామాజిక బాధ్యత అని మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య అన్నారు. గురువారం నాడు మండల పరిధి సూరారంలో వ్యక్తిగత పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రతి ఒక్కరు బాగస్వాములై మొక్కలను నాటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి నీలిమ, ఎంపీడీవో దామోదర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

డిసివో కరుణకు ఫిర్యాదు చేస్తున్న డైరెక్టర్లు, నాయకులు

టేక్మాల్ సొసైటీలో అవినీతి

టేక్మాల్, ఆగస్టు 8, ప్రభాతవార్త: టేక్మాల్ సొసైటీలో చైర్మన్, సీఈఓ లు కలిసి అధికార దుర్వినియోగంతో పాటు పలు రకాల పనులకు అనవసరంగా కోట్ల రూపాయాలు అవినీతి చేశారని డిసీఓ కరుణకు డైరెక్టర్లు ఫిర్యాదు చేశారు. టేక్మాల్ సొసైటీలో చేసిన అభివృద్ధి పనుల్లోనవేతివాటం ప్రదర్శించారని, అవినీతికి పాల్పడిన చైర్మెన్, సీఈఓలపై సమగ్ర విచారణచేసి రికవరి చట్టం కింద చర్యలు తీసుకొని చైర్మెన్, వైస్ చైర్మన్ లను పదవులను నుండి తొగించాలని వారు కోరారు. ఇందులో డైరెక్టర్లు, నాయకులు రమేష్, సత్యం.యూసుఫ్, పాపయ్య, నరేంధర్, మల్లారెడ్డి సత్యనారాయణ, శ్రీనివాస్రెడ్డి, శ్రీధర్రెడ్డి, విష్ణువర్ధన్రెడ్డి, మల్లేశంలున్నారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి

-భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి రాజరాజు

-భూ సర్వేను అడ్డుకున్న రైతులు

కొండాపూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: కొండాపూర్ మండలం గిగ్మాపూర్ గ్రామంలో బలవంత భూసేకరణ వెంటనే ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భూసేకరణ కోసం రెవెనూనయ అధికారులు సర్వే చేయడానికి వస్తే గ్రామ రైతులతో కలిసి అడ్డుకోవడం జరిగింది. నష్టపరిహారం ఎంత ఇస్తారు అని అధికారులు చెప్పకుండా ఏ విధంగా సర్వేలు చేస్తారని రైతులతో కలిసి ధర్నా చేయడం జరిగింది. ఆందోళన చేస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్ల జయరాజు మాట్లాడుతూ రైతులకు నష్టపరిహారం ఎంతఇస్తున్నారో చెప్పకుండా అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడం సరైంది కాదన్నారు. దీన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రెండు పంటలు పండే భూములను బలవంతంగా గుంజుకుంటూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శించారు. భూసేకరణ చట్టం ప్రకారం రైతుల ఇష్టం లేకుండా సర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. భూమికి భూమి ఇవ్వాలని, భూములు కోల్పోతున్న ప్రతి రైతు కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, 600 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. రైతుల అభిప్రాయాలను రాతపూర్వకంగా ఇచ్చిన వాటి మీద ఎలాంటి సమాధానం అధికారులు చెప్పకుండా దౌర్జన్యంగా సర్వే చేయడం సరైంది కాదన్నారు. తక్షణమే కలెక్టర్ చొరవ తీసుకొని నష్టపరిహాం ఎంత చెల్లిస్తున్నారో చెప్పాలని అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ రైతుల తరపున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. రాజయ్య, రైతులు రమేష్ పట్లోళ్ల, నాగేశ్వర్, అశోక్, సంగమేశ్వర్, రాములు, హరిజన్, పండేరి తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని అధిగమించే సాధనం ధ్యానం

పటాన్చెరు,ఆగస్టు 8,ప్రభాతవార్త: నిత్య జీవితంలో ఒత్తిడిని అధిగమించడానికి ధ్యానం సాధన అత్యుత్తమ మార్గంగా విపాసనా యోగ శిక్షకులు డాక్టర్ భాస్కర్, వి మార్కండేయులు, పీటీ రెడ్డి అభివర్ణించారు. విద్యార్థులు, అధ్యాపకులు మానసిక, శారీరక శ్రేయస్సును పెంపొందించే లక్ష్యంతో ఒత్తిడి నిర్వహణ ప్రభావంతమైన మార్గం, ధ్యానం అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మార్గనిర్దేశనం చేశారు. ఒత్తిడి నిర్వహణ చాలా అవసరంగా మారుతున్న ఈ యుగంలో, ఆధునిక జీవితంలోని సవాళ్లను అదిగమించడానికి ప్రభావంతమైన పద్ధతుల అవసరాన్ని వారు ప్రస్తావించారు. ధ్యానం, ముఖ్యంగా విపాసన పద్ధతి, మానసిక స్పష్టత, భావోద్వేగ స్థిరత్వం,మొత్తం శ్రేయస్సును సాధించడానికి శక్తివంతమైన సాధనంగా వారు అభివర్ణించారు. విపాసనా ధ్యాన్యం ప్రధాన సూత్రాలు, ఒత్తిడిని అధిగమించడంలో దాని ప్రభావం గురించి డాక్టర్ భాస్కర్ వివరించడమే గాక ధ్యానాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. వృత్తి పరమైన ఒత్తిళ్లకు ధ్యానం ఒక ముఖ్యమైన విరుగుడుగా మార్కండేయులు, పీటీ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ గటాడి శ్రీకాంత్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

కాడ్లూర్లో వృద్ధురాలి దారుణ హత్య

మద్యం మత్తులో యువకుడి ఘాతుకం

టేక్మాల్, ఆగస్టు 8, ప్రభాతవార్త: మద్యం మత్తులో ఓ యువకుని వృద్ధురాలిని హత్యచేసి మేడలో ఉన్న బంగారు గుండ్లను అపహరించుకొని పరారైన సంఘటన మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కాడ్లూర్ గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళ్లితే... కాడ్లూర్ గ్రామానికి చెందిన ఒబిలి దుర్గయ్య, అంజమ్మలకు నలుగురు సంతానం ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు. కాగా ఇద్దరు కూమారులు మృతి చెందారు. పెద్ద కూతురును సాలోజిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తితో పెళ్లి చేసి వారి శేష జీవితాన్ని దైవచింతనలో గడిపేందుకుగాను 20 ఏళ్లక్రితం గ్రామ శివారులోగల దత్తఆశ్రమాన్ని ఏర్పాటుచేసుకొని జీవనం సాగించారు. భర్త దుర్గయ్య అనారోగ్యంతో కొన్ని సంవత్సరాల క్రితం మృతిచెందారు. అనంతరం అంజమ్మ ఆశ్రమంలోనే ఒంటరిగా ఉంటూ శేష జీవితాన్ని గడుపుతోంది. అల్లుడు కూతురు అప్పుడప్పుడు వచ్చి యోగక్షేమాలు అరా తీస్తు తమ వద్దనే ఉండాలని ప్రాదేయ పడిన అంజమ్మ నిరాకరించిందని వారు చెప్పారు. అల్లుడు రాములు పని ముగించుకొని అత్త అంజమ్మ (75)కు రోజు భోజనం ఇచ్చి పలకరిద్దామని వచ్చేసరికి అంజమ్మ విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించి చూడగా కాడ్లూర్ గ్రామానికి చెందిన శివకుమార్ అత్తమ్మ గొంతు నులిమి చంపి బంగారు గుండ్లను అపహరించుకొని వెళ్లాడని, ఆశ్రమం ఉండడంతో నిలదీసే క్రమంలో అల్లుడిపై కర్రలో దాడిచేసేందుకు రావడంతో తప్పించుకునడంతో అక్కడి నుంచి పారి పోయినట్లు రాములు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించడంతో బాధితుడు అల్లుడు రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సంఘటన స్థలాన్ని మెదక్ రూరల్ సిఐ రాజశేర్రెడ్డి, సీసీఐ సిఐ తిరుమలేష్, అల్లాదుర్గం యస్ఐ ప్రవీణ్రెడ్డి, టేక్మాల్ ఎయస్ఐలు ధయనంద్, తుక్కయ్య, పోలీసులు క్లూస్టీం సందర్శించారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని జోగిపేట ప్

పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఉద్యోగికి పదవీ విరమణ సహజమే

ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు సాబీర్ అలీ

జహీరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: పట్టణంలోని ఫుగట్ నగర్ పాఠశాలలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయులు, ఎస్టీయూ నాయకులు ఎంఏ హఫీజ్‌ను ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు సాబీర్ అలీ ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైందని సాబీర్‌అలి గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, కార్యదర్శులు హషీస్, జీవన్‌రాథోడ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్, మండల అధ్యక్షులు షకీల్, ప్రధాన కార్యదర్శి అలీ నాజర్, సంఘం నాయకులు, ఉపాధ్యాయులు సోహెల్, అఖల్ ఆహ్మద్, నరసింహా రాజు, శ్రీనవాసులు, సుందర్‌రావు, గోపాల్, కిసిరాం, రాజకుమార్, సమి, నిజాముద్దీన్, ఖదీర్, నమద్, శ్రీనివాస్, బషీర్, అఖిల్ మహమ్మద్, జాఫర్, మరుఫలి, సోహై, రాజ్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు.

ఇంటి అద్దె అలవెన్సులు పునరుద్ధరించాలి

మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటి, ఆగస్టు 8,ప్రభాతవార్త: ఆడిట్ అభ్యంతరాల పేరుతో ఇంటి అద్దె అలవెన్సులు రద్దుచేయడం సరికాదని టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆనుముల రాంచెందర్ అన్నారు.గురువారం కొండాపూర్ మండలంలోని వివిద ప్రభుత్వపాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల అభిప్రాయాలను,సమస్యలను తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి అద్దె అలవెన్సులను పునరుద్దరించాలని,పెండింగ్ ఉన్న 5డిఏలను మంజూరుచేయాలని డిమాండ్ చేశారు.చిన్న చిన్న కారణాలతో ఉపాధ్యాయులను సస్పెండ్‌చేయడం జరికాదని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర బాద్యులు జగన్నాథం,సంతోష్ కుమార్,జిల్లా నాయకులు రవికుమార్, నర్సింలు, ప్రవీణ్, ఆదిరాజు, ప్రదీప్, శ్రీనివాస్, రవి,సాంబశివుడు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం : విజయ్‌కుమార్

కొండపాక, ఆగస్టు 8, ప్రభాతవార్త : పేదలను ఆదుకోవడానికి సిఎం ఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్ అన్నారు. కొండపాకకు చెందిన కుంచం నవీన్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఒ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు ఆయన తెలిపారు. గాయపడ్డ బాధితున్ని అర్థికంగా ఆదుకొవడానికి సీఎం సహాయ నిధి నుండి బాధితుని తల్లి ఎల్లవ్వకు గురువారం సిఎంఆర్ఎఫ్ సహాయ నిధి చెక్కును అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాటిందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకున్న నిరుపేదలు అర్థికంగా ఇబ్బందులు పడకుండా సిఎంఆర్ఎఫ్ అదుకుంటుందన్నారు. సిఎంఆర్ఎఫ్ మంజూరి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి అయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొడెల మల్లేశం, జిల్లా ఎన్ఎస్‌యూఐ కార్యదర్శులు కుంచం రవి, కొమ్ము భాను తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి చిన్నారులకు ఆట వస్తువుల పంపిణీ

మనూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త: మండలపరిధిలోని రాయిపల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో గురువారం చిన్నారులు ఆడుకునేందుకు భవిష్య భారత్ సంస్థ వారు బెటర్ వరల్డ్ బుక్ సంస్థ సహకారంతో ఆట వస్తువులను అందచేశారు. చిన్నారులకు ఆట వస్తువులతో పాటు పుస్తకాలు, చార్టులు, ఐరణ్‌రాక్‌లు అందచేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు జహంగీర్, అంగన్‌వాడి సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శి, భవిష్య భారత్ సభ్యులు పాల్గొన్నారు.

సిఇఐఆర్ టెక్నాలజీతో 15 ఫోన్‌లు స్వాధీనం

గజ్వేల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త): పోగొట్టుకున్న 15 మొబైల్ ఫోన్‌లు సీఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో స్వాధీనం చేసుకొని తిరిగి బాధితులకు అప్పగించినట్లు గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి, గజ్వేల్ సిఐ సైదా, అదనపు ఇన్‌స్పెక్టర్ ముత్యంరాజులు తెలిపారు. గురువారం గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో మొబైల్ ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితులకు ఫోన్‌లు అందజేసి అనంతరం వారు మాట్లాడారు. గజ్వేల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితులు ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా, ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకెళ్ళినా వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ పోర్టల్‌లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని తెలిపారు. తద్వారా పోగొట్టుకున్న ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు సెకంట్ హ్యాండ్ ఫోన్‌లు అమ్మితే కొనవద్దని సూచించారు.

పిహెచ్‌సిల మొక్కలు నాటిన అధికారులు

పుల్కల్, ఆగస్టు 8, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కారక్రమాన్ని పురష్కరించుకుని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఓ నాజీ, ఉద్యోగ సిబ్బంది నయీమ్, వసంత, జ్యోతి, సబిత, గోరేమియా పాల్గొన్నారు.

కొల్చారం పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాల నిర్వహణ

కొల్చారం, ఆగస్టు 8 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. అలాగే మండల పరిధిలోని సబ్ సెంటర్‌లలో స్వచ్ఛదనం.. పచ్చదనంలో భాగంగా రాంపూర్, అంసానిపల్లి, కొల్చారం, అంసాన్‌పల్లి, వరిగుంతం, తుక్యా తండాల్లో ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రమేష్ నాయక్ శిబిరానికి వచ్చిన వారందరికీ పరీక్షలు నిర్వహించారు. వారందరికీ మందులను అందజేశారు. షుగర్, బీపీ రోగులను గుర్తించి వారికి నెలకు సరిపడా మందులు అందజేశారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, డయేరియా వంటి వ్యాధులు వచ్చే ఆస్కారం ఉంటుందని తెలియజేశారు. పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని, త్రాగునీటిని వేడి చేసి చల్లార్చుకొని త్రాగాలన్నారు. తుక్యా తండాలో ఇంటింటికీ వెళ్లి పరిసరాలు ఎలా ఉన్నాయో పరిశీలించారు. నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్‌ను వేయడం జరగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రమేష్, ఎంపిహెచ్ఈవో మదన్‌మోహన్, పంచాయితీ సెక్రెటరీ రాజేశ్వరి, ఏఎన్ఎం ప్రవీణ్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పంటల్లో సమగ్ర నిర్వహణపై అవగాహన సదస్సు

కొల్చారం, ఆగస్టు 8 ప్రభాతవార్త: కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారు మంజీర ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో సంగాయిపేటలో పంట సదస్సు నిర్వహించింది. సదస్సులో కేవీకే తునికి శాస్త్రవేత్తలు ధాన్యపు పంటల్లో సమగ్ర నిర్వహణ పద్ధతులు, పంటల్లో కీటకాలు, రోగాలను నియంత్రించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ నుండి వచ్చిన అగ్రోనమీ శాస్త్రవేత్త బృందం ప్యాడీ, ఇతర పంటల్లో గ్రోమోర్ నానో డీఏపీ ఉపయోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కోరమాండల్ శాస్త్రవేత్తలు కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, వ్యవసాయంలో కొత్త నానో ఎరువులను ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీకే తునికి ఎస్ఎంఎస్‌లు డా. ప్రతాప్‌రెడ్డి, రవికుమార్, మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, కోరమాండల్ సీనియర్ అగ్రోనమిస్ట్ పి. ప్రసాద్, మార్కెటింగ్ అధికారి సుదర్శన్‌రెడ్డి, అగ్రోనమిస్ట్ పి. శ్యామ్‌సుందర్‌రెడ్డి, మంజీరా ఎఫ్‌పీవో అధ్యక్షులు జితేంద్రరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచడం మనందరి బాధ్యత

పెద్దేముల్, ఆగస్టు 8, ప్రభాతవార్త: మొక్కలను పెంచడం మనందరి సామాజిక భాధ్యత అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛధనం- పచ్చ ధనం కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దేముల్ మండలంలోని గొట్టపల్లి మాడల్ స్కూల్ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ మొక్కలను పెంచడం మనందరి సామాజిక భాధ్యతగా తీసుకోవాలని అన్నారు. మీరు చదివిన పాఠశాలలో మీకు గుర్తుగా అందరు మొక్కలునాటి వాటిని సంరక్షించాలని విద్యార్థులకు సూచిం చారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల ప్రతిఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చెట్లతోనే మానవమనుగడ ముడిపడి ఉందని అందుకు ప్రతిఒక్కరు మొక్కలను నాటవలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ జర్పప్ప,పెద్దేముల్ పిహెచ్‌సి డాక్టర్ బుచ్చిబాబు, మాజీ డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి,మాజీ జడ్‌పిటిసి ధారా సింగ్, టిపిసిసి కన్వీనర్ యండి.రియాజ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు, సీనియర్ నాయకులు కందనెల్లి కిరన్, డివై నర్సిములు, కుర్వ మల్లప్ప, ప్రిన్సిపాల్ గాయత్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

పరిశుభ్రత పచ్చదనం పెంపొందించాలి

శంషాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త స్వచ్ఛదనం పచ్చద నం కార్యక్రమంలో భాగంగా గురువారం ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు. శంషాబాద్ మున్సిపాలిటీలోని 18,21వ వార్డులలో మున్సిపల్ చైర్మెన్ బాతుక లావణ్యదేవేందర్‌యాద్ ఆధ్వర్యంలో 11వార్డు లోని ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛదనం, పచ్చదనంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థులకు కుక్కకాటు నివారణపై కుక్కల దాడుల గురించి జాగ్రత్త వహించాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పశువైద్యశాల దగ్గర శానిటేషన్ పరిశీలించి నీటి గుంతలలో మట్టి పోయించాలని సిబ్బందిని ఆదేశించారు. నీటి గుంతలలో దోమల నివారణకోసం యాంటి లార్వా స్ప్రే, అయిల్ బాల్స్ వేసి ఏఎన్ఎం, ఆశావర్కర్లు, ఫీవర్ సర్వే నిర్వ హించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. బాలాజీ, కౌన్సిలర్లు, మేనేజర్ రాజు, వార్డు ఆఫీసర్లు, వైద్య సిబ్బంది, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనంపై అవగాహన అవసరం

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 8, ప్రభాత వార్త: ప్రతి ఒక్కరు స్వచ్ఛదనం పచ్చదనం పట్ల అవగాహన కల్గియుండాలని మున్సిపల్ కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమ అన్నారు. పోచారం మున్సిపల్ ఇస్మాయిల్ ఖాన్ గూడలో గురువారం స్వచ్ఛదనం పచ్చదనం కార్య క్రమంలో భాగంగా స్థానిక కౌన్సిలర్ ఇంటింటికి తిరిగి కుక్కల నియంత్రణపై స్టిక్కర్లు అతికించినట్లు తెలిపారు. ఇటీవల వీధి కుక్కల బెడద కారణంగా ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్న దృష్ట్యా వాటి నియంత్రణపై ప్రజలు దృష్టి సారించాలని అన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాప్రాంతాలు పరిశు భ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమతో పాటు మున్సిపల్ వార్డు ఇంచార్జీ రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశవర్క ర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి కృషిచేయాలి

కొల్చారం, ఆగస్టు8 ప్రభాతవార్త: విద్యా ప్రవేష్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వరిగుంతం ప్రాథమిక పాఠశాలను జిల్లా స్థాయి బృందంతో పాటు ఎన్‌సీఈఆర్‌టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ దర్శన సందర్శించి పలు అంశాలపై సర్వే న్విహించారు. విద్యార్థులు సామర్థ్యాలు, తరగతి నిర్వహణ, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల ప్రతిస్పందనలు, పాఠశాల నిర్వహణ, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశ నిర్వహణ, చర్చ తదితర ఆరు అంశాలలో సమగ్రంగా పరిశీలించి వివరాలు నమోదు చేయడమైంది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నీలకంఠం మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరచడానికి కృత్యాధార బోధనా పద్ధతులను అవలంభించాలని, ప్రణాళికబద్ధంగా సమర్థవంతమైన బోధనా వ్యూహాలు, ఆకర్షణీయమైన బోధనాభ్యసతన సామాగ్రితో తరతిలో బోధన నిర్వహించాలని, తల్లిదండ్రులతో తరచూ సంప్రదింపులు జరుపుతూ విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యనరకమంలో మండల పవిద్యాధికారి నీలకంఠం, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనమూరినత, ఫీల్ట్ ఇన్వెస్టిగేటర్లు తిరుపతిరెడ్డి సుభాష్‌రెడ్డి, సీఆర్టీ సాయికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీటర్ పాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతిలో రైతులకు తక్కువ పెట్టబడి : ఎడిఈఒ

శివ్వంపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఆధునిక పద్ధతిలో రైతులకు తక్కువ పెట్టుబడి అవుతుందని నర్సాపూర్ ఏడీఏ సంధ్యారాణి అన్నారు. గురువారం శివ్వంపేట మండలంలోని పెద్దగొట్టిముక్కుల గ్రామంలో ఆధునిక పద్ధతిలో వరి ట్రాన్స్ ప్లాంటింగ్ మిషన్ ద్వారా నాట్లు వేస్తున్న వరి నాటును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక పద్ధతి ద్వారా రైతులకు కూలీల ఖర్చు 8-10 వేల వరకు తగ్గుతుందని, అదేవిధంగా వరి నాట్ల సమయంలో కూలీల కొరతను, సమయం ఆదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, రైతు మురళి మనోహర్‌రెడ్డి, ఏఈవో మజీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనంతో గ్రామాల అభివృద్ధి

జగదేవ్‌పూర్, ఆగస్టు 8 (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని చాట్లపల్లి తాజా మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్, తాజా మాజీ ఎంపిటిసి కావ్య దర్గయ్యలు అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, మాజీ ఎంపిటిసి సావిత్రి నర్సింలు, ఏఎన్ఎం మంజుల, ఆశ వర్కర్ మమత, కారోబార్ రామచంద్రం, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, అశోక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం

కేశంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన బత్తిన శేఖర్ వసంతల కూతురు అర్చన వివాహం శుక్రవారం ఉన్నందున ఆడబిడ్డ పెళ్లికి తమ వంతు సాయం అందించాలని నిర్ణయించిన కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు బీస కరుణాకర్ రెడ్డి 11000 రూపాయల విలువగల నిత్యావసర సరుకులను పెళ్లికందిరిలో గురువారం పెళ్లి కూరుతు అర్చన కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమయ్య వెంకట్‌రెడ్డి లాలమోని చంద్రయ్య ముదిరాజ్ నర్సింహారెడ్డి గుత్తి చంద్ర య్య శేఖర్ రాఘవేందర్ శ్రీనివాస్‌రెడ్డి నిరంజన్ శివయ్య పాండు అల్ వాల కృష్ణ సుబన్ రెడ్డి హోలి నంద్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు లేని ప్రాంతంగా శంషాబాద్

సిసి రోడ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ప్రజాప్రతినిధులు

శంషాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త ప్రజలకు కనీస సౌక ర్యాలు కల్పించడంతోపాటు సిసి రోడ్లు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మామహేందర్‌రెడ్డి వైస్ చైర్మన్ బండిగోపాల్ యాదవ్ పేర్కొన్నారు. శంషాబాద్ పట్టణం లోని రైల్వే స్టేషన్‌కు వెళ్లే రహదారిని సిసి రోడ్డుగా మా ర్చిన సందర్భంగా పరిశీలించారు. రోడ్ల నిర్మాణంలో నాత్యత లోపించకుండా జాగ్రత్త వ హించాలని సూచిం చారు. మున్సిపల్ కమిషనర్ సుమన్‌రా వు నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్‌గౌడ్ కౌన్సిలర్లు అజయ్ కుమార్ మక్కురి శ్రీకాంత్ యాదవ్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య ఏఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో రైతుల రచ్చబండ

కేశంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో గురువారం బిజెపి మండల అధ్యక్షుడు రొల్లు రఘురాంగౌడ్ ఆధ్వర్యంలో రైతు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బసవ పాపయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కా ంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలు వునా మోసం చేసిందని మాయమాటలు చెప్పి మభ్యపెట్టిందని రైతు లకు భరోసా లేదని కౌలు రైతులకు ఇస్తామన్న 15వేలు ఇవ్వలేదని కూలీలకు ఇస్తామన్న హామీలు ఏవి కూడా ఇవ్వలేదని ఎల క్షన్ల ముందు రెండు లక్షల రూపాయలను ఒకేసారి రుణమాఫీ చేస్తామని చేస్తామని ఇప్పుడేమో వాటిని మూడు విడతలుగా చేస్తున్నారని అవికూడా కొందరికి అవుతున్నాయి కొందరికి కావట్లేదని వాటికి రేషన్ కార్డులింక్ చేయాలని లేనిపోని కండిషన్లు పెట్టి రైతులను ఇబ్బంది పాలు చేస్తున్నారని ఆయనకాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య జిల్లా పాధ్య క్షుడు భూపాలాచారి జిల్లా కార్యవర్గ సభ్యులుమధుసూదన్‌గౌడ్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బక్క రవీందర్‌రెడ్డి రాష్ట్ర కిసాన్‌మోర్చ కార్య వర్గ సభ్యులు కాసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తులను ప్రభుత్వం ప్రోత్సహించాలి

యాచారం ఆగస్టు8,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు ప్రత్యేకత కల్పిస్తూ విద్యుత్ యంత్రం అందించి కుండలు కాల్చేందుకు ఎండకు వర్షానికి ఇబ్బందులు కాకుండా షెడ్డు ఏర్పాటు చేసి ఇవ్వాలని కుమ్మరి కులస్తులు ప్రభుత్వాన్ని కోరుతు న్నారు.కుండ పేదోడి ఫ్రిడ్జ్,రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చింది.అలానే వారికి కుండలు తయారు చేసే విద్యుత్ యంత్రం అందజేసి కుండలు కాల్చేందుకు షెడ్లు ఏర్పాటు చేయాలని విన్నవిస్తు న్నారు. కుమ్మరులు కష్టానినన నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు.మట్టిని తీసుకు రావడం వాటిని నానబెట్టి పదే పదే మెరుగైన మట్టి తయారు చేసుకోవడం కోసం ఎంతో శ్రమిస్తారు.వారి శ్రమ వెలకట్టలేనిది ఉదయం 4 గంటల నుంచి ప్రారంభించి మధ్యాహ్నం వరకు నిరంతరం శ్రమిస్తూ ఉంటారు.తీరా అన్ని చేశాక వర్షానికి ఎండకు కుండలు పూర్తిగా చెడిపోతాయన్న భయంతో వారు వాటిని సురక్షిత మైన స్థలంలో ఉంచి కాపాడుకుంటారు.రకరకాల కుండలు తయారు చేసి వాటిని ఎంతో రక్షిత స్థలంలో ఉంచి కాల్చడానికి తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. తయారు చేసి వాటిలో అన్ని సరిగా చేతికి వస్తాయని గ్యారంటీ లేదు. వాటికోసం శ్రమిస్తే తప్ప మంచి ఉపయోగపడే ఉండవని రకరకాల కుండలు చిన్న చిన్నవి పెద్ద పెద్దవి తయారు చేయడం వారి నైపుణ్యానికి ఎంతో శ్రద్ధ ఉంటుందని పేర్కొంటున్నారు.ప్రభుత్వ కుమ్మరులకు చేయూతనిస్తూ రుణాలు అందించి సబ్సిడి రూపాల్లో షెడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రాంపూర్‌లో నీటిశుద్ధి కేంద్రం ప్రారంభం

తలకొండపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త రాంపూర్ గ్రామంలో మహమ్మద్ హబీబోద్దిన్ జ్ఞాపకార్థంతో వారి జయంతిని పురస్కరించుకుని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల సౌకర్యార్థం ప్రజా ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా మంచి నీటి శుద్ధి కేంద్రాన్ని లౌఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ బాయ్ పటేల్ మరియు సింగిల్ విండో డైరెక్టర్ ఎండి నయీముద్దీన్ గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విశాఖ ఇండస్ట్రీ టీమ్ మెంబర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్యాంసుదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడే పీర్జాదిగూడ మేయర్‌పై అవిశ్వాసం

బోడుప్పల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త) : పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ జక్కా వెంకట్ రెడ్డిపై మెజారిటీ కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస ప్రత్యేక సమావేశం శనివారం జరు గనుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కీసర ఆర్డీఒ శనివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారు. మెజారిటీ కార్పో రేటర్లు మేయర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుం డటంతో మేయర్ వెంకట్ రెడ్డి పదవి కోల్పోయే అవకాశం ఉంది.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

మేడ్చల్, ఆగస్టు 8. ప్రభాతవార్త ఃలారీలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మేడ్చల్ పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. మేడ్చల్ ఎసిపి శ్రీనివాస్‌రెడ్డి గురువారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు ఓర్ఆర్ఆర్ మీదుగా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే విష యం తెలుసుకున్న మేడ్చల్ పోలీసులు, ఎస్ఓటి పోలీసులు బుధవారం రాత్రి మేడ్చల్ మండలంలోని కండ్లకోయ గ్రామ శివారులో ఓఆర్ఆర్ పై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో ఓ లారీలో 17.5 టన్నుల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించి ఆ లారీని, బియ్యాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్ రాజశేఖర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కాగా ఎల్బీనగర్ నుంచి ఫయాజ్ అనే వ్యక్తి గజ్వేల్ ప్రాంతానికి చెందిన రత్నా కర్‌కు ఈ రేషన్ బియ్యాన్ని విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. రేషన్ బియ్యం అమ్మకాలు జరిపితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ఎసిపి తెలిపారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కొత్తూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త : అంతర్గత రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కొత్తూర్ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్ అన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీలోని 6వ వార్డులో పిట్టల కృష్ణ ఇంటి నుంచి మందోనిబాయి మైసమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా హేమదేవేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమి స్తున్నామని తెలిపారు. అంతేకాకుండా మున్సిపాలిటీలోని ప్రతి రోడ్డును సీపీగా మార్చేందుకు ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్ కృషి చేస్తున్నారని వివరించారు. ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

చోరీ కేసులో నిందితుడి రిమాండ్

**ఘట్‌కేసర్, ఆగస్టు 8, ప్రభ

కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 8, ప్రభాతవార్త : 38వ జాతీయ షోటో కాన్ కరాటే ఛాంపియన్షిప్ 2024 టోర్నమెంట్ నల్గొండ జిల్లా నకిరేకల్ టౌన్ లో నిర్వహించిన కరాటే పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన కరాటే విద్యార్థులతో పోటీలు నిర్వహించారు. పోటీల్లో సిద్దిపేట జిల్లా కేంద్రంలో భారత్‌నగర్ శ్రీవాణి స్కూల్ విద్యార్థులు జి.రాహుల్(7వ తరగతి), సిల్వర్ మెడల్, బి.నావిలన్(7వ తరగతి) గోల్డ్ మెడల్, మాన్వి(8వ తరగతి) గోల్డ్ మెడల్,బి.శ్రీచరణ్(7వ తరగతి) సిల్వర్,కె.ఈశ్వర్ సాయి(7వ తరగతి) కాపర్ మెడల్, హేమంతి(7వ తరగతి) గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, ఎం. చేమంతి(8వ తగరతి) గోల్డ్ మెడల్ కాపర్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. సత్యం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు శారీరం పెరుగుదలకు మంచి పోషక ఆహారాలు అందించే ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కరాటే పోటీల్లో గెలుపొందినవారికి మెడల్స్ పాఠశాలలోని విద్యార్థులకు సమక్షంలో అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహనతోనే సీజనల్ వ్యాధులు దూరం

నంగునూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త : అవగాహనతోనే సీజనల్ వ్యాధులను దూరం చేయవచ్చని పల్లె దవాఖాన డాక్టర్ శివ కిషోర్‌రెడ్డి అన్నారు. గురువారం నంగునూర్ మండలం రాజగోపాల్‌పేట పరిధిలోని నర్మెట అయ్యామ్మన్ ఆరోగ్యమందిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దోమల వలన వచ్చే వ్యాధులపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. దోమల వలన డెంగ్యూ,మలేరియా, చికెన్ గూన్యలాంటి వ్యాధులు వస్తాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త పూతలు తీసి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించడం జరగుతుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లింగంగౌడ్,అశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

ఎంపిడిఓ కార్యాలం ఎదుట ఆందోళన చేస్తున్న దృశ్యం

నంగునూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయాలని బీఆర్ఎస్ నాయకులు అనగోని పర్శరాములుగౌడ్ డిమాండ్ చేశారు.పంచాయతీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం సిఐటియూ ఆధ్వర్యంలో నంగునూర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టిన కార్మికులకు ఆయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి అధికారంలోకి రాగానే మోసం చేస్తుందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి జీవో 60ని అమలు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షులు పిల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య,జీడికంటి కనకవ్వ, బాల్‌నరసమ్మ, పోశవ్వ, అకంన పర్శరాములు, దుబ్బుల శేఖర్, దండం యాదిగిరి, మల్లమారి బలరాం తదితరులు పాల్గొన్నారు.

పాతూరు గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ దామోదర్

మర్కుక్, ఆగస్టు 8 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాతూరు గ్రామాన్ని మర్కుక్ సబ్ ఇన్‌స్పెక్టర్ దామోదర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు, పేకాట ఎవరైనా ఆడినట్లయితే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బీహార్ మరియు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కార్మికులను పనిలో చేర్చుకునే ముందు వారి ఆధార్‌కార్డు సేకరించి పోలీస్‌స్టేషన్‌లో సమర్పించాల్సిందిగా తెలిపారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులకు ఓటిపి, ఇతర సమాచారం ఇవ్వకూడదని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు రుణమాఫీలో భాగంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్న సందర్భంగా అపరిచితులు వ్యవసాయ అధికారులమని ఫోన్‌చేసి ఓటిపి చెప్పాలని అడుగుతున్నట్లు తెలిపారు. ప్రజలు మోసపోయే అవకాశం ఉందని, వాటిని నమ్మకూడదని, ఏదైనా సంబంధిత అధికారులను సంప్రదించి ఓటిపి చెప్పాలని సూచించారు.

శుభకార్యాలకు అద్దెకు ఆర్టీసి బస్సులు : డిఎం

మాట్లాడుతున్న డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్

జహీరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: వివాహాది శుభకార్యాలకు బంధు మిత్రులతో వెళ్లేందుకు ఆర్టీసి అద్దె బస్సులను ఇవ్వడం జరుగుతుందని డిపో మేనేజర్ జాకీర్‌హుస్సేన్ అన్నారు. గురువారం జాకీర్ హుస్సేన్ డిపోలో ప్రయాణికులకు కలుసుకుని అద్దెబస్సుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ శుభకార్యములకు వెళ్లేందుకు తగ్గింపు ధరలతో ప్రజలకు బస్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. సురక్షిత ప్రయాణం ఆర్టీసి బస్సులతో కల్గుతుందన్నారు. ప్రజలు ఆర్టీసి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

దుబ్బాక,(అక్బర్‌పేట భూంపల్లి) ఆగస్టు 8,ప్రభాతవార్త: అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు త్రాగు నీరుకు, ఇతర అవసరాలని కోసం నీటి ఎద్దడి అధికంగా ఉందని కాంగ్రెస్ నాయకులైన తీగల స్వామి గౌడ్, రెడ్డి బాల్‌నర్సింలు, మంతూరి బాబు, సర్వేగారి నర్సాగౌడ్, అజీద్, లక్ష్మినర్సవ్వలకు తెలిపారు. సమస్యను ఇదే గ్రామానికి చెందిన సోలిపేట ప్రసాద్ రెడ్డికి అలాగే దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరకు శ్రీనివాస్ రెడ్డికి తెలుపడంతో సానుకూలంగా స్పందించారు. గురువారం పాఠశాలను సందర్శించి బోర్ పాయింట్‌ని శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ప్రాధానోపాధ్యానుతో మాట్లాడి పాఠశాలలో ఉన్న ఇతర సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డిలతో పాటుగా సీనియర్ నాయకులను గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జంగి బిక్షపతి, జంగి రాములు, గాజుల రమేష్, నర్సాగౌడ్, రామకృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ గుండ శంకర్, బాలా నర్సా గౌడ్, ఆరుట్ల శ్రీనివాస్ రెడ్డి,బొమ్మెర శ్రీధర్ గుప్త, విజయపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోర్ పాయింట్ శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలి

మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త): రైతుబంధు సొమ్మును రైతు రుణమాఫీకి మళ్లించి రుణమాఫీ చేసినట్లు కాంగ్రెస్ సర్కార్ రైతుబంధు ఇవ్వకుండా చేశారని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం అప్పులుచేసి నాట్లు వేసుకుంటే ఇప్పటి వరకు కనీసం రైతులకు రైతు పెట్టుబడి సహాయం కింద ఇవ్వాల్సిన రూ.15వేలు రైతుల ఖాతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేయలేదని విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో రైతుబంధు నిధులను మళ్లించడం ఎంత వరకు సమంజ సమన్నారు. ఆంక్షలతోకూడిన రైతు రుణమాఫీతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, కొందరికి రైతు రుణమాఫీ కాక ఎవరిని ఏమి అడగాలో తెలియక బ్యాంకర్ల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. ఒక రేషన్ కార్డుపై ఒకరికే రైతు రుణమాఫీ చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ ఉద్యోగం ఉన్న వారికి రైతు రుణమాఫీ చేయకపోవడం ఏమి టన్నారు.ఇంట్లో ఎంత మంది రైతులు ఉన్నా అందరికి రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం కొరివి పెడుతుందని, రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రూ.12వేలు ఇస్తామన్న ప్రభుత్వం ఇంత వరకు వారిని పట్టించుకోలేదన్నారు. రైతులు సాగునీరు కోసం ఎదిరిచూస్తున్నారని, మల్లన్నసాగర్ నుండి, కొండపోచమ్మ సాగర్ నుండి హల్దీవాగు, కూడవెల్లి వాగులోకి, రామాయంపేట, సంగారెడ్డి కెనాల్‌లకు, తుర్కపల్లి, జగదేవ్‌పూర్ కెనాల్‌లోకి నీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల వ్యతిరేక ప్రభుత్వమని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

అబ్లాపూర్‌లో ముదిరాజ్ సంఘం కార్యవర్గం దృశ్యం

అబ్లాపూర్‌లో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం

పాపన్నపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని అబ్లాపూర్‌లో గురువారం ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా ముమ్మని సురేష్, ఉపాధ్యక్షులుగా ముమ్మడి ఆగమయ్య, ప్రధానకార్యదర్శిగా రాజబోయిన కుమార్, కార్యదర్శిగా ముమ్మని సాయిలు, కోశాధికారిగా ముమ్మని శ్రీశైలంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా నియామకం అయిన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందచేసి అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బుడిమె సత్యనారాయ ముదిరాజ్, యువజన సంఘం మండల అధ్యక్షులు కిర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశం ముదిరాజ్, అబ్లాపూర్ గ్రామ ముదిరాజ్ నాయకులు దుర్గేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అన్‌సైన్డ్ భూములను పరిశీలించిన ఆర్‌డిఓ రాజు

రాయికోడ్‌లో అసైన్డ్ భూములను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ రాజు

జహీరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: డివిజన్ పరిధిలోని రాయికోడ్‌లో గురువారం ఆర్‌డిఓ రాజు అసైన్డ్ భూములను పరిశీలించారు. గ్రామంలోని సర్వే నంబర్ 285ను పరశీలించి అసైన్డ్ భూమిగా గుర్తించారు. సదరు భూమిలో ఎలాంటి అమ్మకాలు జరిగినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఉన్న 6 షెడ్‌లను రాజు పరిశీలించారు. షెడ్‌లకు సంబంధించి అనుమతి పత్రాలు ఉంటే సమర్పించాలని, లేకుంటే అక్రమ నిర్మాణాలుగా గుర్తించి నిర్మాణాలను తొలగించాలని తహసీల్దార్,ఎంపిడిఓలకు ఆదేశించారు.

50 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలి

-పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ

పిఆర్‌టియు సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటున్న ఉపాధ్యాయులు

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 8 ప్రభాతవార్త: పీఆర్టీయూ టీఎస్ 2024 సంభ్యత్వ నమోదు పక్షోత్సవాల్లో భాగంగా గురువారం పీఆర్టీయూ టీఎస్ మెదక్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మాచవరం, మక్తా భూపతిపూర్, కోంటూర్, రాజ్‌పల్లి, ఖాజిపల్లి పాఠశాలల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ జిల్లా పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ పాల్గొని మాట్లాడారు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంఘ పక్షాన అనేక రకాల ప్రాతినిథ్యం చేయడం వల్ల జీవోలను సాధించామని తెలిపారు. గత పీఆర్సీలో రెగ్యులర్ ఉద్యోగులతోపాటు కాంట్రాక్ట్ ఉద్యోగులకూ ఫిట్‌మెంట్ వర్తించే విధంగా చేశామని, రాబోయే రోజుల్లో కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు బదిలీలు, నోషనల్ సర్వీసు సాధిస్తామని హామీ ఇచ్చారు. ప్రాథమిక పాఠశాల సమయం ఇంతకు మందు ఉండే విధంగా ఉండాలని, ఉద్యోగు ఉపాధ్యాయులకు వెంటనే 50 శాతం పీఆర్సీని ప్రకటించాలని, మిగిలిన నాలుగు డీఏలు కూడా ప్రభుత్వం జీవోలను విడుదల చేయాలని ఆయన కోరారు. సంఘం పటిష్టంగా ఉన్నప్పుడే ప్రభుత్వాన్ని కదిలించి ఏ సమస్యనైనా సాధించగలుగుతామని, అందుకే పీఆర్టీయూ సంఘంలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష్ కుమార్, శిరిగే చంద్రశేఖర్, రాష్ట్ర బాధ్యులు వేముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వరిగుంతంలో బోరు త్రవ్వకం

బోరు త్రవ్వకం పనుల దృశ్యం

కొల్చారం, ఆగస్టు8 ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిరెడ్డి రఘువీరారెడ్డి సహాయంతో గురువారం వరిగుంతం గ్రామంలో బోరు వేయడం జరిగింది. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి గుండు నాని, ఉపాధ్యక్షులు జంగంగారి శ్రీకాంత్‌గౌడ్, వరిగుంతం బూత్ అధ్యక్షులు జంగంగారి కృష్ణాగౌడ్, భూతిపురం అరుణ్‌గౌడ్, కుర్మ మాణయ్య, ప్యాట్ల సంగమేశ్వర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. బోరు బావిలో నీరు పడటంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

రైతులకు అవగాహన సదస్సు

సిద్దిపేట రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త :

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో గురువారం దేష్ణాండే ఫౌండేషన్ బెటర్ కాటన్ ప్రాజెక్టు ఫీల్డ్ ఫెసిలిటేటర్ జేరిపోతుల రాకేష్ పత్తి, మొక్కజొన్న రైతులకు లింగర్షక బుట్టలు,నీలి రంగు అట్టల ప్రయోజనాలపై వివరించారు. తక్కువ సాంద్రతతో కీటకాలను ఆకర్షించడం ద్వారా పంట రక్షణ కోసం ఐటిఎఆర్ ద్వారా ఫెరోమోన్ ఉచ్చులు ప్రవేశనెట్టబడ్డాయి అని తెలిపారు.అన్యదేశ తెగుళ్ల ఉనికిని గుర్తించడానికి లేదా నమూనా పర్యవేక్షణ లేదా ఒక ప్రాంతంలో తెగులు యొక్క మొదటి రూపాన్ని గుర్తించడానికి ఉపయోగిస్తారని తెలిపారు. పత్తి, మొక్కజొన్న, జోన్న ఖబ్బల్‌గడ్డి గ్రామ వరిలో వాడుకోవచ్చన్నారు.

ఎంపిడిఓకు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నేతలు

పారిశుధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి : సిఐటియు

శివ్వంపేట, ఆగస్టు8 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ. మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ. మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్రామ పంచాయితీ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత మాట నిలబెట్టుకోవడం లేదని అన్నారు. గ్రామాన్ని ఎప్పటికప్పుడు చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తుందన్నారు. గ్రామ పంచాయితీ సిబ్బందికి కనీస వేతనం రూ. 15 వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, అదేవిధంగా ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వమే 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యనరకమాలు చేపడతామని రానరష్ట ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికుల మండల అధ్యక్షులు వెంకటేషన, కార్యదర్శి శివశంకర్, వసంత, బాబు, పద్మ, స్వామి, కృష్ణ, అశోక్, స్వరూప పాల్గొన్నారు.

అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే పూజలు

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పద్మా దేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త: పట్టణంలోని కోలిగడ్డ వీధిలోని మాత ఘట్టమ్మ దేవతా స్థిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు దేశాయిపేట లింగూర్తి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కోలిగడ్డ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతకుంట లచ్చయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు ఇప్ప కిషన్, నాగులు, దుర్గాపతి, శివరాజు, రాంకిషన్, మల్లేశం, కిషన్, అంజయ్య, కుమార్, అరుణ్లఉ పద్మా దేవేందర్‌రెడ్డిని శాలువాతో సన్మానించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యనరకమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, ఆర్‌కే. శ్రీనివాస్, జయరాజ్, మాజీ కౌన్సిలర్ రబ్బి దివాకర్, నాయకులు ప్రభురెడ్డి, లింగారెడ్డి, గోపాల్, చంద్రశేఖర్, మోచి కిషన్, అంజాగౌడ్, కిష్టయ్య, మోహన్, నవీన్, మల్లేశం, చందుపాషా తదితరులు పాల్గొన్నారు.

బోధకాలు వ్యాధి నివారణకు చర్యలు

గుమ్మడిదల, ఆగస్టు 8 ప్రభాతవార్త: భారత ప్రభుత్వం తలపెట్టిన అతి ప్రాముఖ్యమైన ఎండీఏ 2024 (మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) అనే కార్యక్రమంలో 10-08-2024 నుండి 25-08-2024 వరకు నిర్వహించడం జరుగుతుందని కానుకంట హెల్త్ సెంటర్ వైద్యాధికారి ప్రత్యూష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాధి ముఖ్య ఉద్దేశం (పైలారి యాసిస్) అనగా బోధకాలు వ్యాధిని సమాజంనుండి సంపూర్ణంగా నిర్మూలన చేయడం, ఈ కార్యక్రమంలో అన్ని మండలాల్లో 2 సంవత్సరాల పైబడిన వయస్సు వారందరికీ మందులుఇవ్వడతాయి. మందులు మూడు రకాలుగా వారి వయస్సు, ఎత్తును బట్టి ఇవ్వడతాయని, 2 సంవత్సరాల పైబడిన వారందరూ టాబ్లెట్ ఆల్బెండజోల్, డీఈసీ వీటితో పాటు 5 సంవత్సరాలు పైబడిన వారందరూ టాబ్లెట్ ఐవర్‌మెక్టిన్ కూడా వేసుకోవాలని తెలిపారు. ఈ మధ్యకాలంలో జరిపిన రక్త పరీక్షల ద్వారా మన చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల్లో బోధనాల వ్యాధి చాలామందికి పాజిటీవ్‌గా వచ్చింది. ఈ వ్యాధి దోమ ద్వారా వస్తుంది కాబట్టి ఇతరకు త్వరగా సంక్రమించే ప్రమాదం ఉంది. అందువలన మన రోజువారి పనులతో పాటు ఈ మందులను తీసుకొన్న యెడల ఈ బోధకాల వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలన చేయవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని ఆశా వర్కర్లు, స్థానిక హెల్త్ సెంటర్లలో ఈ మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా టిజివిపి ఆవిర్భావ దినోత్సవం

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 8 ప్రభాతవార్త: తెలంగాణ విద్యార్థి పరిషత్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మెదక్ పట్టణంలో తెలంగాణ జిల్లా విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు శివకుమార్ చేతుల మీదుగా టీజీవీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ ఉద్యమాలలో పురుడు పోసుకొని విద్యార్థి ఉద్యమాలే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న సంస్థ తెలంగాణ విద్యార్థి పరిషత్ అని తెలిపారు. ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా నిలుస్తుందన్నారు. విద్యార్థుల పక్షాల పోడుతూ విద్యార్థులకు కావలసిన, రావలసిన అన్నిక రాకల మౌలిక వస్తువుల కల్పన కోసం ప్రభుత్వాలతో పోరాటం చేస్తూ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. ఎలాంటి కుల, మత రాజకీయాలు చేయకుండా ఇలాంటి రాజకీయాలు చేస్తూ ఎలాంటి రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా ఎల్లవేళలా విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా టీజీవీపీ పనిచేస్తుందన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజ్ రియంబర్స్‌మెంట్ పై టీజీవీపీ వెల్లవేళలా పోరాటం చేస్తుందని, విద్యార్థులకు అండగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు పారదర్శకంగా న్యాయం చేస్తున్న ఏదైనా ఉందంటే అది టీజీవీపీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మున్నా, నవీన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విద్యార్థి వరిషత్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



ఉపాధ్యాయులకు పిఆర్‌టియు సభ్యత్వం అందజేస్తున్న దృశ్యం

ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులను నియమించాలి

-పిఆర్‌టియు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

మర్కుక్, ఆగస్టు 8 (ప్రభాతవార్త): మండలంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులను ప్రభుత్వం నియమించాలని పిఆర్‌టియు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రామకృష్ణారెడ్డి, కుమార్ అన్నారు. గురువారం మర్కుక్, పాములపర్తి, దామరకుంట, ఎర్రవల్లి, చేబర్తి, అంగడికిష్టాపూర్, గణేష్‌పల్లి, నర్సన్నపేట, కర్కపట్ల, భవానందపూర్, కాశిరెడ్డిపల్లి, పాతూరు గ్రామాల్లోని పలు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ ఎస్‌జిటిలకు బిఈడి, డిఈడిలతో సంబంధం లేకుండా ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్స్ ఇవ్వాలని, బదిలీ అయి రిలీవ్ కాని ఎస్‌జిటి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేస్తూ వారి స్థానంలో విద్యా వలంటీర్లను నియమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్‌రావు, నీరుడి లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింలు, షాబొద్దీన్, యాదిరెడ్డి, సరితాదేవి, నాయకులు రమణారావు, గణేష్, కేశవరెడ్డి పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటారు : మున్సిపల్ చైర్మన్

గజ్వేల్ టౌన్, ఆగస్టు 8 (ప్రభాతవార్త): ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించినట్లయితే ఆరోగ్యంగా ఉంటారని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మున్సిపల్‌కమిషనర్ గోల్కొండ నర్సయ్యలు తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 2, 4, 8, 13, 18, 20 వార్డుల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్ట్రీమ్ వాటర్ డ్రెయిన్ క్లీనింగ్, రోడ్లపై నిల్వ ఉన్న నీటిని తొలగించడం, అట్టి ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయడం, బ్లీచింగ్ చల్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, షహనాజ్ సమీర్, పంబాల అర్చన శివకుమార్, బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, ఏఈ శ్రీధర్‌రెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలి

**

మంత్రి సీతక్కను వినతిపత్రం అందజేస్తున్న ఆవుల రాజిరెడ్డి తదితరులు

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

నర్సాపూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త : నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని పంచాయతీరాజ్‌శాఖ,రూరల్ డెవలప్‌మెంట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను బుధవారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో అంగన్‌వాడి భవనాలకు, బిటి రోడ్డు, బ్రిడ్జిలు, పాఠశాల ప్రహరీగోడ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా మాసాయిపేట మండలంలో పూర్తిస్థాయి ఎంపిడివో, తహసీల్దార్ కార్యాలయాల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరుచేయాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని ఆమె హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ నమోదును చేపట్టిన పిఆర్‌టియు నేతలు

నర్సాపూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త : పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మినారాయణ, సామ్యానాయక్ అన్నారు. నర్సాపూర్ మండలంలోని జడ్పిహెచ్ఎస్ కాగజ్ మద్దూర్ పాఠశాలలో పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం పోరాటం చేసేది పిఆర్‌టియు టిఎస్ సంఘమేనన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మినారాయణ, సామ్యానాయక్‌లతో పాటు కార్యదర్శి భీమ్లా,రాష్ట్ర ఉపాధనయక్షులు శ్రీకాంత్‌గౌడ్, కార్యదర్శి నాగరాజు, మహేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సురేశ్, అప్పల నాయుడు, మహ్మద్‌షరీఫ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

-ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు నీరుడు సాయిలు

మాట్లాడుతున్న నీరుడు సాయిలు

రామచంద్రాపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త: గత ప్రభుత్వ హయాంలో తొలగించిన పాఠశాలల్లోని వాచ్‌మెన్, స్వీపర్లు, స్కాంవెంజర్స్, అటెండర్, టెక్నీషియన్లను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు నీరుడు సాయిలు డిమాండ్ చేశారు. గురువారం బిహెచ్ఈఎల్ ఏఐటియుసి యూనియన్ కార్యాలయంలో స్కాంవెంజర్స్ స్లిప్పర్స్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు నీరుడు సాయిలు మాట్లాడుతూ కరోనా సమయంలో కార్మికులకు చెప్పాపెట్టకుండా జీతాలు చెల్లించకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం తొలగించిందని విచారం వ్యక్తం చేశారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పడంతో సరిపెట్టుకోకుండా జీఓను విడుదల చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్యను ప్రమాణికంగా కాకుండా భార్య, భర్త, ఇద్దరు పిల్లలు జీవించేలా నెలవారిగా 26వేల రూపాయల వేతనాలు అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పాఠశాలల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరాజం, ప్రవీణ్ పాల్గొన్నారు.

నైట్ హాల్ట్ బస్సులను పునరుద్ధరించాలి : ఆనంద్

మాట్లాడుతున్న సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్

నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 8, ప్రభాతవార్త: కంగ్టి, పిట్లం నైట్ హాల్ట్ బస్సులను తిరిగి నడపాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కంగ్టి మండల కేంద్రానికి రాత్రి వెళ్లలో వెళ్లడినికి బస్సు సౌకర్యం లేక ప్రయాణీకులు నిత్యం పాట్లు పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ నుంచి రాత్రి 8 గంటల సయంలో బస్సులను నడపాలని డిపో అధికారులకు సూచించారు. ప్రయివేటు వర్దంటున్న ఆర్టీసి అధికారులు బస్సు సౌకర్యం కల్పించకుంటే ప్రజలు రాత్రి సమయాల్లో తమ గమ్యస్థానాలకు ఎలా చేరుకుంటారని ప్రశ్నించారు. కంగ్టి, చాప్ట, ఉస్లంపాడ్, వాసర్, తుర్కపల్లి, ర్యాకల్, సిర్గాపూర్, కడపల్, పోచాపూర్, పిట్లం ఎక్స్ రోడ్డు వరకు ప్రయాణీకుల సౌకర్యార్థం నైట్ హాల్ట్ బస్సులను తిరిగి ప్రారంభించాలని ఆర్టీసి అధికారులకు వినతి చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిరంజీవి, దత్తురెడ్డి, అశోక్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో చిత్తడిగా మారిన రోడ్డు

సిర్గాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త: మండలకేంద్రంలో సంగ్యం వంతెన మూల మలుపు వద్ద రోడ్డు చిన్నపాటి వర్షానికి చిత్తగా మారుతోంది. వర్షం కురిస్తే అటు గుండా ప్రయాణించేందుకు అవకాశాలే లేక ప్రజలు పాట్లు పాడుతున్నారు. అటుగా వ్యవసాయ భూములకు వెళ్లే రైతులు పాడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. సంగం, సింగర్ బోగడ, తండా వాసులు రోడ్డు బురదమయంగా మారుతుండటతో అవస్థలు పడుతున్నామని, పాలకులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తు పనులు చేయించాలని ఆయా గ్రామస్థులు వనతి చేస్తున్నారు.

సిర్గాపూర్‌లో సంగ్యం వంతెన వద్ద చిత్తడిగా మారిన రోడ్డు

కాంగ్రెస్ నేతల హామీతో రిలే దీక్షలను విరమించిన భూనిర్వాసితులు

నర్సాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త : 27 రోజులుగా అంబేద్కర్ చౌరస్తాలో భూనిర్వాసిత చేస్తున్న రిలే నిరహార దీక్షలను గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి రైతులకు న్యాయం జరిగేవరకు అండగా ఉంటామని హామీ ఇవ్వడంతో వారు దీక్షలను విరమించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ గతంలో రెడ్డిపల్లి, చిన్న చింతకుంట, పెద్దచింతకుంట తదితర గ్రామాల నుంచి కాళేశ్వరం, రీజినల్ రింగ్ రోడ్డు కొండ పోచమ్మ కాలువలకు భూములు కోల్పోతున్న రైతుల పక్షాన పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నర్సాపూర్ నియోజకవర్గానికి ఒక రేటు సిద్దిపేటకు అధికంగా రేటు ఇచ్చి ఇక్కడి రైతులను మోసం చేశారు. వారి స్వలాభం కోసం రీజినల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్చడం వల్ల రైతులందరికి నష్టం కలిగిందన్నారు. భూనిర్వాసితులకు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఎవరూ ఇబ్బంది పడకుండా చూసుకుంటామని వారు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో రైతుల సమస్యను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా



భూనిర్వాసత రైతులకు నిమ్మరసం ఇచ్చి విరమింపజేసిన ఆంజనేయులుగౌడ్,ఆవుల రాజిరెడ్డి

చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి శ్రీనివాస్ గుప్త, మాజీ ఎంపిపిలు జ్యోతి సురేశ్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, బ్లాక్ అధ్యక్షుడు రిజ్వాన్, మండల అధ్యక్షుడు మల్లేషం, మాజీ ఎంపిటీసి అశోక్, యూత్ కాంగ్రెస్ మెదక్ జిల్లా జనరల్ సెక్రటరీ రామాగౌడ్, ఓబిసిసెల్ మండల అధ్యక్షుడు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజ్మత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మణిదీప్, భీమ్ రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న మండల ప్రత్యేక అధికారి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

మండల ప్రత్యేక అధికారి నూతన్‌కుమార్

కంగ్టి, ఆగస్టు 8 ప్రభాతవార్త: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైన సరే సహించేదిలేదని కంగ్టి మండల ప్రత్యేక అధికారి నూతన్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగూర్ గ్రామాన్ని సందర్శించారు. పాఠశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్నటువంటి టాయిలెట్స్‌ని తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులకు ఉదయం టిఫిన్‌లో రాగి జావ అందజేశారు. మొత్తం 230 మంది పిల్లలు ఉన్నారు. గ్రామంలో జరుగుతున్నటువంటి పారిశుధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆయన వెంట ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీవో సుభాష్, ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

సిఎం సహాయ నిధి అందజేత

కొమురవెల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి చంద్రయ్యకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.16500 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బిఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. బాధితుడికి సహాయ సహకరాలు అందించిన మాజీమంత్రి హరీష్‌రావు, జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సిద్దప్ప, సార్ల సురేష్, గీస నర్సింహాలు,చిగురుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్ఛదనంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్

రామచంద్రాపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త: మండలపరిధిలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలో గురువారం నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్ఛదనంలో మున్సిపల్ కమిషనర్ ఎం సంగారెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని బస్తీ దవాఖానలో డాక్టర్ శ్యామ్, సిబ్బంతో కలిసి జాతీయ హైలెరియా, నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. డ్రై డే, డ్రైడేలో భాగంగా నీటి తొట్టులను శుభ్రం చేయించారు. తెల్లాపూర్, నాగులపల్లి, ఉస్మాన్‌నగర్, కొల్లూరు వెలిమెలలో మొక్కలు పంపిణి నిర్వహించారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు : సిఐ శ్రీను

కొమురవెల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని..గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని చేర్యాల సీఐ శ్రీను అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, ర్యాగింగ్, ఇవిటీజింగ్, ఫోక్సో,షీ టీమ్స్, నూతన చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని,సోషల్ మీడియాకు ఎంత దూరంగా ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళా రక్షణకు పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చదువులపై శ్రద్ధ చూపాలన్నారు. డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్ ఉన్నంతగా ఉంటుందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని కష్టపడి తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఎదైనా ఇబ్బంది వచ్చినప్పుడు వెంటనే 100తో పాటు 8712667434కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ రమణమూర్తి,ఇంచార్జి హెచ్ఎం తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య,కానిస్టేబుళ్ల స్వప్న, ప్రశాంతి, కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతన్న చేర్యాల సీఐ శ్రీను

భీమ్ ఆర్మీ మండల అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

భీమ్ ఆర్మీ మండల అధ్యక్షుడిగా సామెల్

నాగల్‌గిద్ద, ఆగస్టు 8, ప్రభాతవార్త: భీమ్ ఆర్మీ మండల అధ్యక్షుడిగా సామెల్, ఉపాధ్యక్షుడిగా యోవాన్‌లను నియమించి నియామక పత్రాలను గురువారం అందచేశారు. ఈ సందర్భంగా సామెల్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు.కార్యక్రమంలో నాయకులు బసవ రాజ్, నరసప్ప, విఠల్, దవలయ్య, సంజీవ్, బసప్ప, జమీల్ పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన సేఫ్టీ బృందం

కస్తూర్భా పాఠశాలను సందర్శించిన సేఫ్టీ, సెక్యూరిటీ బృందం

సిర్గాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలను సేఫ్టీ, సెక్యూరిటీ బృందం బాధ్యులు సిర్గాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాయికిని నిర్మల, శివకుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్దేశించిన ఫార్మాట్‌లో వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, వంటనిర్వాహకులకు పలువిషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు మెను ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం ఒక వార్షిక సంవత్సరంలో 4 సార్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. మానిటరింగ్ వివరాలను సమగ్ర శిక్షా ప్రాజెక్టు అధికారికి అందచేస్తామన్నారు.

స్వచ్ఛదనం..పచ్ఛదనంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి : ఎంపిడిఓ

సిర్గాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త: స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిడిఓ మల్సూర్ నాయక్ అన్నారు.గురువారం మండల పరిధిలోని సుల్తానాబాద్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో, సబ్ సెంటర్, గురుకుల పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి ఎంపిడిఓ మొక్కలు నాటారు. కార్య క్రమంలో ఎపిఓ బస్వరాజ్, ఎంపిఓ బ్రహ్మంచారి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

పాడి రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి

కొమురవెల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త :

పాడి రైతుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బూరుగోజు నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం పాడి రైతుల బిల్లులు చెల్లించకుండా వారిని మోసం చేసిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలు కావాస్తున్న ఇప్పటి వరకు బిల్లులు చెల్లించకుండా పాడి రైతులను బిల్లులు సొంత పథకాలకు వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పాడి పశువుల దాన రైతులకు సబ్సీడిపై అందించి అదుకోవాలన్నారు. పశువులకు బీమా, మండలంలోని అన్ని గ్రామాలలో పశువుల డాక్టర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పాడి రైతులు, బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న దృశ్యం

త్రిబుల్ ఆర్ రోడ్డుకు మొదటి అలైన్‌మెంట్‌నే కొనసాగించాలి

నర్సాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త : త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి మొదటి అలైన్‌మెంట్‌నే కొనసాగించాలని కోరుతూ నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామస్తులు, రైతులు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ రోడ్డుకు మొదట జరిగిన అలైన్‌మెంట్‌ను కొందరినాయకుల స్వార్థపూరితంతో మార్చి వేరే అలైన్‌మెంట్‌తో రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిసిందన్నారు. ఈ కొత్త అలైన్‌మెంట్ ద్వారా భూసేకరణ చేసినట్లయితే పేదరైతుల భూములు కోల్పోతారని వాపోయారు. పాత అలైన్‌మెంట్ ప్రకారం భూసేకరణ చేయాలని, అదేవిధంగా ఈ త్రిబుల్ ఆర్ రోడ్డులో భూముల కోల్పోతున్న రైతులకు ఇప్పటి విలువనుబట్టి ధరలను ప్రకటించి న్యాయం చేయాలని వారు జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామ రైతులు రవిందన్‌గౌడ్, ఏర్ల శేఖయ్య, కిష్టాగౌడ్, అంజాగౌడ్, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అన్నారు. గురువారం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్ఛదనంపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఏడిఏ జనార్ధన్‌రావు పాల్గొని కుక్కల వల్ల కలిగే ప్రమాదాలను నష్టాలను తెలియజేశారు, ఏరియా ఆసుపత్రి డాక్టర్ రఘువరన్ పాల్గొని సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జైత్‌రామ్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు విఠల్, కౌన్సిలర్ లతరమేశ్‌యాదవ్, రాంచందర్, పట్టణ అధ్యక్షుడు పంబళ్ల బిక్షపతి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, ఇంజనీర్‌శ్రీకాంత్, శ్రీనివాస్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపిడివో

నర్సాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నర్సాపూర్ ఎంపిడివో మధులత అన్నారు. స్వచ్ఛదనం, పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా ఎల్లరెడ్డిగుడాతండా, మహ్మదాబాద్, రంజాతండాలను ఆమె సందర్శించి గ్రామ పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం గ్రామాల్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రతి రోజు పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటి రక్షించడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజలు, తండావాసులు పాల్గొన్నారు.

కాకతీయనగర్ కాలనీలో స్వచ్ఛదనం-పచ్ఛదనం

రామచంద్రాపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో గురువారం స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డివ్యూటి కమీషనర్ సురేష్, ఎస్ఎస్ వెంకటేశ్వర్లులతో కలిసి కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొని వాసులకు పలు సూచనలు చేశారు. ఇంట్లో ఊడ్చిన చెత్తను రోడ్డుపై పారేయకుండా ఇంటి ముందుకు వచ్చిన వాహనంలో వేయాలని మహిళలకు సూచించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కాలనీలోని పార్కు బయట మొక్కలు నాటారు. రోడ్డుపై నీరు నిలబడకుండా, మ్యాన్‌హోల్‌లోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అమృత్‌సాగర్, నరేంద్రబాబు, ప్రభాకర్‌రెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, రమేష్, సిఎం మల్లేష్, జ్యోఇ, ఏఈ ప్రభు, కమ్యూనిటీ అధికారి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే

మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బిఆర్ఎస్ నేతలు

సిర్గాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త: బిఆర్ఎస్ శ్రేణులకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. విదేశీ పర్యటనలు ముగించుకుని కల్హేల్ మండలం ఖానాపూర్ గ్రామంలో ఉన్న భూపాల్‌రెడ్డిని మండలంలోని గరిడేగాం మాజీ సర్పంచులు కేరూబారావు, బాలాజీలు గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకుని విదేశీ పర్యటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని, అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని సూచించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే

జహీరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త: పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు 30 మంది లబ్ధిదారులకు 8 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. కార్యక్రమంలో నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్ అబ్బుల్లా, మహిళా నాయకురాలు పద్మజ, నాయకులు తులసిదాస్‌గుప్తా, గణేష్,చంద్రయ్య, నసీర్, అలీం, దేవిదాస్, అలీ, శంశిద్దిన్ పండరినాథ్, సామేల్, నిజం, లక్ష్మీకాంత్, లవన్, ఫయాజ్, సందీప్ రాజ్, నరేష్‌రెడ్డి, అక్తర్ హుస్సేన్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

నారాయణఖేడ్, ఆగస్టు 8 ప్రభాతవార్త: నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈసీఈ, ఈఈఈ కోర్సులలో మిగిలిన సీట్ల భర్తీకోసం ఈనెల 9వ తేదీనుంచి 11వ తేది సాయంత్రం వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా. ఎన్. రాజేశ్వరిదేవి ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ ప్రక్రియ 12.08.2024న నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు స్వయంగా ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ప్రాసెసింగ్ రుసుము క్యాటగిరీని బట్టి రుసుము, క్యాటగిరి ని బట్టి కళాశాల సీటు కేటాయింపు తర్వాత సుమారు రూ. 7000 అభ్యర్థి ఫీజు చెల్లించాలి. లేని ఏడల మీకు కేటాయించిన సీట్లు రద్దుచేసి మీ తదుపరి అభ్యర్థికి సీటు కేటాయించబడును. మరిని ్న వివరాల కోసం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నారాయణఖేడ్ కార్యాలయంలోని సెల్‌నెం. 8143504002కు సంప్రదించాలని అన్నారు. స్పాట్ అడ్మిషన్‌లో సీటు పొందిన వారు ప్రభుత్వ స్కాలర్‌షిప్‌కు అర్హులు కారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మార్కెట్ రేటు ప్రకారమే అమ్మకాలు

-కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్

పావన్నపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త: మార్కెట్‌రేటు ప్రకారమే కాంప్లెక్స్, యూరియా అమ్మకాలు జరుపుతున్నట్లు కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్‌అన్నారు. గురువారం సొసైటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో త్యార్ల రమేష్ మాట్లాడుతూ యూరియా కొనుగోలు రేటుకు దిగుమతి, ఎగుమతి, హమాలి, డ్రైవర్ బత్తాలు రూపాయలు 13 కలిపి విక్రయాలు జరుపుతున్నామన్నారు. వ్యవసాయ అధికారులు ప్రతి వారం తమ దుకాణాలను తనఖీ చేస్తూ ఎమ్మార్పీ రేటు అమలు తీరును పరిశీలిస్తున్నారన్నారు. పిఓఎస్ మిషన్ ప్రకారం స్టాక్ ఎంట్రీలు చేస్తున్నామన్నారు. యూరియా విక్రయాలకు సంబంధించి అదనంగా తీసుకుంటున్న 13 రూపాయలు హమాలీ, డ్రైవర్ బత్తాలకు సంబంధించినవన్నారు. అదనంగా తీసుకుంటున్న రూ. 13 వ్యవసాయాధికారులకు ఎలాంటి సంబంధం లేదని సొసైటీ పరిధిలోని రైతులకు చైర్మన్ త్యార్ల రమేష్ సూచించారు.

మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్

అమరుల పోరాట ఫలితమే గీత కార్మికులకు హక్కులు

జహీరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు సంక్రమించిన హక్కులు అమరవీరుల త్యాగ ఫలితమే దక్కాయని రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం కార్యదర్శి రమేష్ గౌడ్ అన్నారు. గురువారం జహీరాబాద్ డివిజన్‌లో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాస్ ఫంక్షన్‌హాల్ అమరుల యాద